నమస్తే తెలంగాణ
సూర్యాపేట
5 | ఖమ్మం, ఆదివారం 22 జూన్ 2025 | SURYAPET

ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని తెలుకొని త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్, నేతలు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, నంద్యాల దయాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కేటీఆర్‌కు లండన్‌లో ఘనస్వాగతం

నిడమనూరు/ నార్కట్‌పల్లి, జూన్ 21: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో జరుగుతున్న ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేటీఆర్ 'ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఫర్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా' అనే అంశంపై తెలంగాణ అభివృద్ధి కోసం అనుసరించిన విధానాలపై శనివారం ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికినట్లు పాండురంగారెడ్డి తెలిపారు. ఆయన వెంట సామల అజయ్‌రెడ్డి, నల్లగొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఉన్నారు.



యోగం.. ధ్యానం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా యోగా డే

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం పలు చోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయం, పలు కళాశాలలు, పాఠశాలల్లో యోగా కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, అధ్యాపకులు ప్రజాప్రతినిధులు, పలువురు విద్యార్థులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మానసిక ప్రశాంతత, వత్తిడిని జయించేందుకు ప్రతిఒక్కరూ యోగా చేయాలని వక్తలు ప్రర్కొన్నారు. యోగాభ్యాసం వల్ల మనస్సు, శరీరం మన నియంత్రణలో ఉంటాయన్నారు. ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయడం ద్వారా ఎటువంటి వత్తిడినైనా జయించవచ్చని, యోగా అనేది పురాతన ఆధ్యాత్మిక అభ్యాసమని, తద్వారా శరీరంలో నూతనోత్తేజం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

– న్యూస్ నెట్‌వర్క్, జూన్ 21

తుర్కపల్లిలో మాజీ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

తుర్కపల్లి, జూన్ 21: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఆరేండ్లు పూర్తయిన సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఫ్లెక్సీకి మండల బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహరెడ్డి మాట్లాడుతూ.. సీమాంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతం పూర్తి నిర్లక్ష్యానికి గురై సాగు, తాగునీరు లేక ప్రజలు వలసవెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. స్వరాష్ట్రంలో నాటి సీఎం కేసీఆర్ ప్రజల కష్టాలను తొలగించాలనే సంకల్పంతో మూడేండ్ల వ్యవధిలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఈ ప్రాంత ప్రజల కష్టాలు తీర్చారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రంలో రికార్డుస్థాయిలో రైతులు ధాన్యాన్ని పండించి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారన్నారు. కేసీఆర్‌కు వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేకనే సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంపై విషం చిమ్ముతూ.. రైతుల పొలాలు ఎండబెడుతున్నారని, తక్షణమే గోదావరి జలాలు వదిలి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, జాలిగాం కృష్ణ, నాయకులు భాస్కర్‌నాయక్, రాజేశ్, సాయి, కనకయ్య, వెంకటేశ్, భాస్కర్, భిక్షపతి తదితరులున్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

420 కాంగ్రెస్ హామీలపై నిలదీయాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ, జూన్ 21: కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని...ప్రజలకు విషయాన్ని వివరిస్తూ వారిని చైతన్యపర్చి కాంగ్రెస్ నేతలను నిలదీసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైన నేపథ్యంలో ఆ పార్టీపై ఎంతో వ్యతిరేకత వచ్చిందని..ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతూ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలు అవుతున్నా వాటి అమలు చేయటంలో విఫలమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ నుంచి ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కౌన్సిలర్లు సైతం బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, తిప్పర్తి, కనగల్, నల్లగొండ పార్టీ అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, ఐతగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, కరీంపాష, నారబోయిన భిక్షం, తండుసైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి, వంగాల సహదేవ రెడ్డి, దోటి శ్రీనివాస్, సింగం రామ్మోహన్, కొండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుట్టలో అభిషేక తీర్థ సంప్రోక్షణకు శ్రీకారం

యాదగిరిగుట్ట, జూన్21: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ప్రధానాలయంలో అభిషేక తీర్థ సంప్రోక్షణతోపాటు దీపారాధన హారతికి శనివారం ఆలయ అధికారులు, అర్చకులు శ్రీకారం చుట్టారు. ప్రధానాలయ ముఖ మండపంలోని గర్భాలయంలో తీర్థ సంప్రోక్షణను ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డీఈఓ దోర్బల భాస్కరశర్మ ప్రారంభించారు. ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు అభిషేక తీర్థాన్ని భక్తులపై చల్లారు. ఈ సందర్భంగా అనువంశిక ధర్మకర్త, డీఈఓ, ప్రధానార్చకులు మాట్లాడుతూ ఈఓ ఆదేశాల మేరకు తెల్లవారుజామునే నిర్వహించే అభిషేక తీర్థాన్ని స్వామివారిని దర్శించుకునే ప్రతి భక్తుడికి శిరస్సుపై చల్లి ప్రోక్షణ చేయాలన్న సంకల్పంతో అభిషేక తీర్థ సంప్రోక్షణను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. దీంతోపాటు గర్భాలయంలో స్వయంభూ చెంత ఆవు నెయ్యితో చేసిన దీపారాధనతో భక్తులందరికీ హారతి ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. విష్ణుపుష్కరిణిలో ప్రత్యేకంగా సేకరించిన జలాలతో స్వయంభూ నారసింహుడిని అభిషేకించి అనంతరం ఆ జలాలతో భక్తులకు సంప్రోక్షణ చేయనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు తెలిపారు. పవిత్రమైన శుద్ధ జలాలతో దుష్టగ్రహ,వ్యాధిగ్రహ, ప్రయోగ బాధలనుంచి విముక్తులవుతారన్నారు. ప్రతి భక్తుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థాన ఏఈవోలు గజవెల్లి రమేశ్‌బాబు, జూశెట్టి కృష్ణ, పర్యవేక్షకులు రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అభిషేక తీర్థ సంప్రోక్షణను ప్రారంభిస్తున్న ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డీఈవో భాస్కరశర్మ

ప్రొ. జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నీళ్లు, నిధులు, నియామకాలకు

కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు

- తెలంగాణ కోసం ప్రతిక్షణం పరితపించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ఫైర్

సూర్యాపేట టౌన్, జూన్ 21: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం జయశంకర్ కన్న కలలను సాకారం చేసి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధానంగా ఏర్పడిన ప్రత్యేక తెలంగాణాలో ఈ మూడింటికి కాంగ్రెస్ తూట్లు పొడిచిందన్నారు. గోదావరి, కృష్ణ నీటి విషయంలో తెలంగాణకు ద్రోహం జరుగుతున్నా ప్రశ్నించని కాంగ్రెస్‌ను చరిత్ర క్షమించదని అన్నారు. గోదావరిపై కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి ఆయువుపట్టు అన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే నేడు ఒక్క తెలంగాణాలోనే 3కోట్ల టన్నులు పండుతోందని ఈ ఘనత కాళేశ్వరం ప్రాజెక్టుదేనన్నారు. భావితరాలకు అవసరమయ్యే ప్రాజెక్టును మూడున్నరేళ్లలో కట్టి ప్రజలకు అందించిన కేసీఆర్‌కు నోటీసులివ్వడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, ఆత్మకూర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, నాయకులు సల్మా మస్తాన్, చనగాని అంజమ్మ, సయ్యద్, షకీల్, పెండెం చంద్రశేఖర్, వల్దాస్ జాని, ఎస్‌కే రఫీ, మీనయ్య, ఈదుల యాదగిరి, బత్తుల ప్రసాద్, దేవరశెట్టి సత్యనారాయణ, రామ్మూర్తి, విజయ్, మద్ది ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భూపాల్‌రెడ్డి

మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి, జూన్ 21: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కృషి ఎనలేనిదని, కేసీఆర్‌కు వెన్నంటే ఉండి తెలంగాణ ప్రజలను జాగృత పర్చిన గొప్ప వ్యక్తి అని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని నల్లగొండలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించినందున ఆయన ఆశయాలను, కలలను నిజం చేయటమే మనం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్‌యాదవ్, వెంకటేశ్వర్లు, బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీలు కరీం పాషా, నారబోయిన భిక్షం, బొజ్జవెంకన్న, మాజీ జడ్పీటీసీలు తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి, అయితగోని యాదయ్య, దేప వెంకట్‌రెడ్డి, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేశ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, దండెంపల్లి సత్తయ్య, జామల్ ఖాద్రి,కందుల లింగయ్య, తవిటి కృష్ణ, విద్యార్థి నాయకులు బొమ్మరబోయిన నాగార్జున కంకణాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బూతులు కాదు..నీళ్ల విషయం మాట్లాడు..

- కేసీఆర్ పాలనలోనే గోదావరిపై ప్రాజెక్టులకు రూపకల్పన
- రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫైర్

కట్టంగూర్, జూన్ 21: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గోదావరిపై 968 టీఎంసీల ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ క్లియరెన్స్ ఇవ్వడంతో పాటు వార్ధ, తుమ్మిడిహట్టికి 20 టీంఎసీల ఇచ్చేందుకు సూత్రపాయంగా అనుమతి ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలిపారు. గోదావరిలో 1000, కృష్ణాలో 500టీఎంసీలు ఇచ్చి, ఏపీ ఎన్ని టీఎంసీలైన దోచుకోవచ్చని ఎట్లా మాట్లాడుతావంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డికి బ్యాగులు గురించి తప్ప బేసిక్స్, బేసిన్ల గురించి తెల్వదన్నారు. దేవాదుల, బనకచర్ల ఎక్కడుందో తెలియని మూర్ఖుడని, బూతులు మాట్లడినట్లు కాదని నీళ్ల గురించి మాట్లాడాలన్నారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని, నల్లమల్ల తెలంగాణ కిందకే వస్తుందా అని అధికారులను అడగడం రేవంత్ అవగాహనలేమికి నిదర్శనమన్నారు. ఇటువంటి వ్యక్తి సీఎంగా ఉండడం మన దౌర్భాగ్యమన్నారు. ఏపీ ప్రభుత్వం బనకచర్లను ఆరు నెలల నుంచి కడుతూ కేంద్ర ఆర్థిక, జలశక్తి మంత్రులకు లేఖలు రాస్తూ వారిని కలుస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఏం చేస్తున్నారని మండిపడ్డారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉన్నదో సీఎంకు తెలియదని, సామాన్య రైతునో, స్కూల్ పిల్లాడినో అడిగినా గోదావరిపై ఉందని చెబుతారని, వారికున్న జ్ఞానం కూడా సీఎంకు లేదన్నారు. అవగాహన లేని మాటలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల పరువుతీస్తున్నాడన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, నాయకులు రెడ్డిపల్లి మనోహర్, నోముల వెంకటేశ్వర్లు, శ్రీరాద రామకృష్ణ, పోగుల అంజయ్య, యర్కల మల్లేష్, యర్కల శ్రీను, జిల్లా యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

భువనగిరి కలెక్టరేట్, జూన్ 21: వివిధ శాఖల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ అక్షాంక్ష్‌యాదవ్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ కమిటీ సభ్యులతో కలసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నాయ్యం జరిగేలా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే విషయంలో అలసత్వం వహించరాదన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి కేసులు తదితర సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖ ల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని కమిషన్‌కు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అర్జీదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ స్వయంగా స్వీకరించారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబునాయక్, రేణుకుంట్ల ప్రవీణ్, కొనకాటి లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ (ఇన్‌చార్జి గిరిజన సంక్షేమ శాఖ) అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.